# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.21.12.2024.

**<u>ఎన్.డి.పి.ఎస్.యాక్ట్ కేసులలో విచారణ మరియు శిక్షలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్. వి. రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ ఏ.కే.రవికృష్ణ ఐ.పి.ఎస్. గారు.</u>**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గంజాయి సమూల నిర్మూలన కొరకు, గంజాయి అక్రమంగా తరలించిన, కలిగి ఉన్న, విక్రయించిన ముద్దయిలకు శిక్షలు పడటానికి ఈ రోజు సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిదిలోని హెచ్.ఓ.డి. బిల్డింగ్ నందు నిర్వహించిన డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ శ్రీ బైరా రామ కోటేశ్వర రావు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ లైన్ శిక్షణ ప్రారంబోత్సవ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ ఏ.కే.రవికృష్ణ ఐ.పి.ఎస్. గార్లు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. సదరు శిక్షణా కార్యక్రమంలో ఎన్.డి.పి.ఎస్.యాక్ట్ కేసులలో ఎ విధంగా విచారణ చేయాలని, చార్జ్ షీట్ వేయు విధానం మరియు కోర్ట్ లో సాక్షులను ఎ విధంగా ప్రవేశ పెట్టాలి, సమర్ధవంతమైన కేసుల దర్యాప్తు కొరకు చేయవలసిన అని విషయాలపై కూలకుషంగా చర్చించడం జరిగింది. అదేవిధంగా అధికారులకు వచ్చిన అనుమానాలను నివృత్తి చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మాట్లాడుతూ.... గంజాయిని సమూలంగా నిర్మూలించడానికి పోలీస్ అధికారుల దర్యాప్తు సక్రమంగా జరగడానికి విధి విధానాలను దర్యాప్తు పక్రియ సరైన దిశలో వెళ్ళుటకు ఈ శిక్షణా కార్యక్రమం చాల బాగా ఉపయోగపడుతుంది. పోలీస్ అధికారులు అందరూ కూడా ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకుని పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ల ద్వారా మెలుకువలు నేర్చుకుని మరింత సమర్ధవంతంగా పనిచేయాలని పోలీస్ అధికారులను కోరడం జరిగింది. అదేవిధంగా డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ శ్రీ బైరా రామ కోటేశ్వర రావు గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వం తలపెట్టిన ఈ గంజాయి సమూలన నిర్మూలన అనేది విజయవంతంగా జరగాలంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీస్ అధికారుల పాత్ర కీలంకంగా ఉంది. వీరిద్దరూ సమన్వయంతో కలిసికట్టుగా సాక్ష్యాలను కోర్ట్ లో హాజరుపరిస్తేనే గంజాయి కేసులలో శిక్షలు పడతాయని తెలియజేసారు.

ఈగల్ ఫోర్సు డైరెక్టర్ ఏ.కే.రవికృష్ణ ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ..... ఈ గంజాయి సమూలన నిర్మూలన అనేది విజయవంతంగా జరగాలంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీస్ అధికారుల పాత్ర కీలంకంగా ఉంది. ప్రభుత్వం తలపెట్టిన ఈ గంజాయి సమూలన నిర్మూలన అనేది విజయవంతంగా జరగాలంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీస్ అధికారుల పాత్ర కీలంకంగా ఉంది. ఎన్.డి.పి.ఎస్. యాక్ట్ కేసులలో ముద్దాయిలను అరెస్ట్ చేసి సరైన ఆధారాలను సేకరించి సరైన సాక్ష్యాలను కోర్ట్ లో ప్రవేసపెట్టడం ద్వారా శిక్షలు పడి ప్రభుత్వం తలపెట్టిన ఈ గంజాయి సమూలన నిర్మూలన అనేది విజయవంతం అవుతుందని తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, ఈగల్ ఫోర్సు డైరెక్టర్ ఏ.కే.రవికృష్ణ ఐ.పి.ఎస్. గార్లతోపాటు, డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ శ్రీ బైరా రామ కోటేశ్వర రావు గారు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీస్ అధికారులు ఈ ఆన్ లైన్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు .

* * *